అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 27 అక్టోబర్ 2023 పేజీలు : 04

# అనంతలో బస్సు యాత్ర గ్రాండ్ సక్సెస్



- వేదికపై అందరూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నేతలే
- సభకు భారీ జనం..
- బస్సులోనే కూర్చున్న ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో**
రాయలసీమలోని శింగనమల నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం నుంచి మంచి స్పందన లభించింది. శింగనమల నుంచి బుక్కరాయ సముద్రం వరకు సాగిన బస్సు యాత్రకు ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది. బుక్కరాయ సముద్రం మండలకేంద్రంలో బస్సు యాత్రలో భాగంగా వైసీపీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ సక్సస్ అయింది. బస్సు యాత్రలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభ వేదికపైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అగ్రనేతలు, జిల్లా నేతలు ఆసీనులు కావడం గమనించ దగ్గ విషయం. బస్సు యాత్రలో కూడా సామాజిక న్యాయం పాటించినట్లు తెలుస్తోంది. బస్సు యాత్రలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి లాంటి నేతలు హాజరైనా బస్సులోనే ఉండిపోయారు. వారు వేదికపైకి రాలేదు. బుక్కరాయ సముద్రంలో

మిగతా 2లో..

# అన్ని రాజకీయ పార్టీలు ఏకమైనా జగన్‌ను ఓడించలేరు

- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇలాంటి ముఖ్యమంత్రిని చూడలేదు - డిప్యూటీ సిఎం, మైనార్టీ సంక్షేమశాఖమంత్రి వర్యులు అంజాద్‌భాషా





సమావేశంలో పాల్గొన్న మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంపీలు



బస్సులో తరలి వస్తున్న మంత్రులు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 26 ప్రభాతవార్త**
రాబోయే 2024లో జరిగే ఎన్నికల్లో జగన్‌మెహన్‌రెడ్డి ఓడించడానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమైనా జగన్ ఓడించే దమ్ము,ధైర్యం ఏ రాజకీయ పార్టీలకు లేవు,సింహం సింగిల్‌గా వస్తుంది,గుంపులుగా వచ్చేటివి పందులు, కుక్కలు, నక్కలు,మాత్రమే, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న ఎందరో ముఖ్య మంత్రులు వచ్చిన ఇలాంటి ముఖ్యమంత్రులను చూడలేదని డిప్యూటి సిఎం,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు అంజాద్‌భాషా అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన సామాజిక సాదికార బస్సుయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమం శింగనమ నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగ వారుమాట్లడుతూ చంద్రబాబునాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటూ 40 సంవత్సరాల ఇంద్రస్రీ అనిచెప్పుకొనే చంద్రబాబునాయుడు జిల్లాలో ఏ ఒక్క చెరువైనా నీటితో నింపినార,వైకాపా అదికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో అన్నిచెరువులను నింపామన్నారు.కార్మిక శాఖ మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం మాట్లడుతూ వైకాపా అదికారంలోకి వచ్చిన తరువాత జగన్ ప్రభుత్వంలో మీ కుటుంబానికి మేలు జరిగింటేనే నన్ను ఆదరించండిని చెప్పె దమ్ము,ధైర్యం ఏ రాజకీయ పార్టీకి లేదన్నారు.2024లో పేదలకు పెత్తందారులకు జరిగే కురుక్షేత్రమంలో మనమందరం అండగా నిలవాలన్నారు. మాకు ఏ పేపర్‌ను నమ్ముకోలేదు,ఏ ఛానల్‌ను నమ్ముకోలేదు నేను నమ్మినది రాష్ట్ర ప్రజలను. జగనన్నకు ఎస్సీలు,ఎస్టీలు,బిసిలు, మైనార్టీలు అండగా నిలవాలన్నారు.స్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లడుతూ నా ఎస్సీ,నా ఎస్టీ,నా బిసి,నా మైనార్టీ అంటూ అందరిని కలుపుకొనే పొయ్యే జగనన్నకు అండగా నిలుద్దాం,చంద్రబాబునాయుడు బిసిలను కేవలం ఓటు బ్యాంకు మాత్రమే చూశారు.పనిముట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.జగనన్న ప్రభుత్వంలో బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారికి చైర్మెన్ పదవులు కేటాయించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు బాపట్ల పార్లమెంటు సభ్యులు నందిగం సురేష్‌బాబు,అనంతపురం ఎంపి డాక్టర్ తలారి రంగయ్య,హిందూపురం ఎంపి గోరంట్లమాదవ్,వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,ఎమ్మెల్సీ మంగమ్మ,వివిద కార్పొరేషన్ చైర్మెన్లు,డైరెక్టర్లు వైకాపా ప్రజాప్రతినిదులు,వైకాపా నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైయినా వైకాపా నాయకులు కార్యకర్తలు

# జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాల్లో తప్పనిసరిగా స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలి

-జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**శెట్టూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరంలో తప్పనిసరిగా స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని జిల్లా కలెక్టర్ ఆదేశం చారు. యాటకల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గురువారం జగనన్న సురక్ష శిభిరం నిర్వహించారు. ఈ శిభిరాన్ని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఈ రోజు 14 జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష క్యాంపులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, క్యాంపులను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ వైద్య సేవలు పొందే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాణిజ సుస్మిత, డిఎంహెచ్ఓ డాక్టర్ ఇ.బి.దేవి, డిఎల్డిఓ శంకర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా.సుజాత, మండల స్పెషలాఫీసర్ నీలమయ్య, తహాశీల్దారు ఫణికుమార్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రఘురామారావు, జడ్పిటిసి మంజునాథ్, సర్పంచు ఈరన్న, మెడికల్ ఆఫీసర్లు వేణు కార్తికేయ, తరుణ్ సాయి, రాధారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ, ఎ ంపిటిసి సభ్యురాలు ప్రభావతి, పంచాయితీ కార్యదర్శి మంజుల, నరేష్, అశోక్, ల్యాబ్ టెక్నీషియన్ మంజునాథ్, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్‌బాబు, హనుమంతరాయుడు, శిరీష్, మౌనిక, శాంతమ్మ, రాజేశ్వరి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజం గెలిచింది కాబట్టే.. చంద్రబాబు జైలులో ఉన్నాడు

- సామాజిక సాధికార బస్సు యాత్రలో ప్రజలకు వాస్తవాలు వివరిస్తాం
- ఓట్ల కోసమే టిడిపి జిమ్మిక్కు రాజకీయాలు - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



◄ వృద్దురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
చంద్రబాబుపాలనలో చేసిన అక్రమాలు నిజం వెలుగు చూడటం వల్లే చంద్రబాబు జైలు జీవితం గడుపుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నగరంలోని పవర్ ఆఫీస్, ఖాజా నగర్‌లో నిర్వహించిన హెల్త్ క్యాంపులను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నాలుగున్నరేళ్ల పాలనలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల అకౌంట్లలోకి జమా అవుతూ పారదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా

మిగతా 2లో..

# బాబు నిజాయితీ నిరూపించుకునేందుకు క్వాష్ పిటీషన్ వేశారు

- మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో**
రాష్ట్రంలో దొంగలు ఎవరో దోపిడి దారులు ఎవరో ప్రజలందరికీ తెలుసునని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్టు తరువాత నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అంశాలపై ఆమె పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో భవిష్యత్తులో చేపట్టాల్సిన అంశాల గురించి వివరించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు తరువాత మన మీద మరింత బాధ్యత పెరిగిందని, ఆయన అక్రమ అరెస్టు గురించి ఇంటింటా ప్రచారం నిర్వహించాలని ఆమె సూచించారు. మరోవైపు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కూడా విస్తృతంగా చేపట్టాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న కుటుంబ సాధికార సారధులను నియమించాలని సూచించారు. ఓటర్ వెరిఫికేషన్, కుటుంబ సాధికార సారధుల నియామకాలు, టెలిగ్రామ్ బాట్ లాగిన్స్ గురించి ఎలా ముందుకెళ్లాలన్నదానిపై వివరించారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ఇంటింటికీ ప్రచారం చేస్తూ.. అలాగే టిడిపి ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ కార్యక్రమాలు, చంద్రబాబు అరెస్ట్‌పై మనంచేస్తున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని, వైసీపీ నాయకులు ఇదే అదునుగా భావించి, ఓటర్ జాబితాలో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ నాయకులు చంద్రబాబుపై చేసిన ఆరోపణల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. నారా భువనేశ్వరి నిజం గెలవాలని ప్రజల్లోకి వెళ్తుంటే, వైసీపీ నాయకులు వ్యంగ్యాస్త్రాలతో విమర్శలు చేస్తున్నారన్నారు. ఇది వైసీపీ నాయకులు మహిళలకు ఇచ్చే గౌరవమన్నారు.

చంద్రబాబుని అరెస్టు చేసి తాత్కాలికంగా నిజానికి సంకెళ్లు వేయవచ్చు కానీ, అంతిమ నిజం ఆ సంకెళ్లను తెంచుకుంటుందన్నారు.

# సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సేవలను అభినందించిన రాష్ట్రపతి



రాష్ట్రపతికి భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటాన్ని అందిస్తున్న ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు

**పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. గురువారం ఢిల్లీలో రాష్ట్రపతిని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు నాగానంద, మనోహర్ శెట్టిలు కలుసుకున్నారు. ఒడిస్సాలోని సత్యసాయి సేవా సమితిలో జరిగిన సాయి భజనలకు హాజరైన ట్రస్ట్ సభ్యులు ఢిల్లీలోని రాష్ట్రపతిని కలిశారు. దాదాపు 20 నిమిషాలు రాష్ట్రపతితో సంభాషించడం జరిగిందని, ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలను రాష్ట్రపతికి వివరించడంజరిగిందన్నారు. సత్యసాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, విద్యాసంస్థలు, వైట్‌ఫీల్డ్ ఆసుపత్రి, ప్రపంచ వ్యాప్తంగా ట్రస్ట్ అందిస్తున్న సేవలగురించి రాష్ట్రపతి తనకు తెలుసునని గుర్తు చేయడం జరిగిందని సంబంధిత వార్గలు తెలియజేశాయి. నవంబర్ 23న జరిగే భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలకు హాజరుకావాలని ట్రస్ట్ సభ్యులు ఆహ్వానించినట్లు సమాచారం.

# కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం



- 13 మంది ఆంధ్రప్రదేశ్ వాసులు దుర్మరణం
- దసరా పండుగకు వచ్చి వెళ్తుండగా ప్రమాదం



**గోరంట్ల,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**
కర్ణటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.చిక్‌బళ్లాపూర్ దగ్గర ఓ టాటా సుమో లీరీని డికోన్న ఘటనలో 13 మంది దుర్మరణం చెందగా చిక్‌బళ్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిక్‌బళ్లా పూర్ మొబైల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గురువారం తెల్లవారు జామున రోడ్డు ప్రక్కన అగి ఉన్న లారిని టాటా సుమో ఢీకోనడంతో టాటా సుమోలో ఉన్న 13 మంది ప్రయానిస్తుండగా ప్రమాదంలో 13 మంది మృత్యువాత పడినట్లు

మిగతా 2లో..

# బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం



సమావేశంలో ప్రసంగిస్తున్న కాలవ శ్రీనివాసులు

**శింగనమల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దామని అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో మాట్లాడుతూ.. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం ఉందని, నాయకులు, కార్యకర్తలు ఒకటవ తేది నుంచి పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, అనంతపురం జిల్లా అధికారప్రతినిధి దేగల కృష్ణమూర్తి, వాసాపురం బాబు, విల్లూరురామాంజి, ఆలం నరసనాయుడు, బికెఎస్.రామలింగారెడ్డి, ఆవుల కృష్ణయ్య, మారుతినాయుడు, బ్యాళ్ల నాగేంద్ర, మాసుల్ చంద్రమోహన్, వడ్డే వన్నూరు. నాగముని, కోయగూర పెద్దన్న, చెంద్రాయుడు, నారాయణస్వామి, ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వందల ఎకరాల భూమి అన్యాక్రాంతం



గ్రామస్తులతో కలిసి మాట్లాడుతున్న జడ్పిటిసి కె.మంజునాథ్

- ఖాళీ భూమి కనిపిస్తే అది ఎవరిదైనా సరే అధికారులకు కప్పం కట్టి సొంతం చేసుకోవడమే లక్ష్యం
- వందలాదిమంది మోసం చేస్తూ బ్రతుకుతున్న ఒక వ్యక్తి
- అయ్యగార్లపల్లిపై కలెక్టర్ దృష్టి సారించాలి
- జడ్పిటిసి సభ్యులు మంజునాథ్, గ్రామస్తులు

**శెట్టూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
శెట్టూరు మండలంలోని అయ్యగార్లపల్లిలో వందల ఎకరాల భూమి అన్యాక్రాంతమవుతోందని జడ్పిటిసి సభ్యుడు మంజునాథ్, స్పందించు కె.భారతి, గ్రామస్తులు

మిగతా 2లో..

## ఉచిత కంటి వైద్య శిభిరం

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**


కంటి వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

సక్షమ్ ఆధ్వర్యంలో శ్రీ బాలకృష్ణ స్పోర్ట్స్ వారి సహాయ సహకారాలతో ఉచిత కంటి వైద్య శిభిరం స్థానిక యూనియన్ బ్యాంక్ (పాత ఆంధ్రబ్యాంక్) కింద భాగంలో ఏర్పాటు చేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలో 160 మందికి కంటి పరీక్షలను నిర్వహించ డం జరిగింది. వారిలో 56 మందికి కంటి శుక్లాలు ఉన్నందున, వారిని సక్షమ్ ఆధ్వర్యంలో కడప నగరంలోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి కంటి ఆపరేషన్ల కోసం బస్సులో పంపడం జరిగింది. వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి మూడు రోజుల తర్వాత వారిని తమ ఇళ్లకు క్షేమంగా చేర్చడం జరుగుతుందని అంధత్వం నివారణలో భాగంగాసక్షమ్ సంస్థ కంటి వైద్య శిభిరాలు నిర్వహించి, అంధత్వం లేని సమాజాన్ని నిర్మించడానికి పనిచేస్తుంది. సక్షమ్ సంస్థ ఆధ్వర్యంలో, రాబోయే రోజుల్లో, కళ్యాణదుర్గం ప్రాంతంలో అంధత్వం లేని సమాజ నిర్మాణం కోసం మా సక్షమ్ ప్రయత్నం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెకె.శివకుమార్, డా.బి.భానుకిరణ్, లయన్ కంబాల తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ ముసాయిదాను సచివాలయాలలో ప్రదర్శన

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 26 ప్రభాతవార్త,**


ఈ క్రాప్ ముసాదాను ప్రదర్శిస్తున్న నాయకులు

మండలంలో అన్ని సచివాలయాలలో 2023 ఈ క్రాప్ బుకింగ్‌ను పూర్తిచేసి మంలంలోని అన్ని సచివాలయాలలో 2023 సంవత్సరంకు గాను 33528 ఎకరాలలో పంటసాగు చేసిన రైతుల పంట వివరాలను మండంలోని అన్ని సచివాలయాలలో ఈ క్రాప్ ముసాయిదాలను రైతుల ప్రదర్శనార్థం రైతుల పంటల వివరాలు ప్రదర్శించినట్టు అగ్రికల్చర్ ఆఫీసర్ సరితా తెలిపారు.మండలంలోని వేపులపర్తిలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి,కన్వినర్ బసవరాజు తదితరులు ముసాయిదాల ప్రదర్శన కార్యక్రమంను ప్రారంభించారు.

## నేడు అంబేద్కర్,ఫెర్రర్ విగ్రహావిష్కరణ

**కంబదూరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**


ప్రారంభానికి సిద్దమైన అంబేద్కర్,ఫాధర్ ఫెర్రర్ విగ్రహాలు

మండలంలోని అండేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ఆర్డిటీ వ్యవస్థాపకులు ఫాధర్ ఫెర్రర్‌ల విగ్రహావిష్కరణ కార్యక్రమం నేడు మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు జడ్పిటిసి గుద్దేళ్ల నాగరాజు,స్థానిక సర్పంచ్ పద్మావతమ్మ,కార్యనిర్వకులు అండేపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా శ్రీ చరణ్,ఆర్డిటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్,కళ్యాణదుర్గం డిఎస్పి శ్రీనివాసులు.ప్రజా ప్రతి నిదులు,అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజా సంఘాలు,ప్రజలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## 13 మృతికి కారణం ఎవరు...?

### - ఆర్టీఓ అధికారులు కారణమా..?

**గోరంట్ల,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**

గోరంట్ల నుండి బెంగళూరుకు దాదాపు 70 పైగా టాటా సుమోలు నిత్యం ప్యాసింజర్లను గోరంట్ల నుండి బెంగళూరుకు నిత్యం తరలిస్తు న్నారు.కాగా వీటిలో దాదాపు 30 టాటా సుమోలు వైట్ బోర్డులతో నిత్యం ప్రయాణికులతో దాదాపు ఐదు ఏళ్ల నుండి బెంగళూరుకు ప్రయాణికులను తరలిస్తున్నా కూడా ఆర్టిఓ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడంతో ఈ ప్రమాదం సంభవించిందని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.అదేవిధంగా గోరంట్ల పట్టణంలో నిత్యం ప్రయానిస్తున్న కీయా అనుభంద సమస్త బస్సులు హైదరాబాద్‌కు వేళ్లే బస్సులుతో పాటు మండలంలోని గుంతపల్లి నిషా గార్మెంట్‌కు వెళ్లే మహిళా కార్మికులను పరిమితికి మించి ఆటోలో తరలిస్తున్నా కూడా ఐదు ఏళ్ల నుండి అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ అందుబాటులోకి వైద్యం

**తాడిమర్రి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**


కళ్ల అద్దాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మంచి ఆరోగ్యం అందుబాటులోకి వస్తుందని తాడిమర్రి మండల మాజీ ఎంపిపి వద్దే గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ జోతిర్మయి, పిఎస్.ముస్తాఫాలు మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా దీర్ఘకాలిక రోగాలను గుర్తించడం జరుగుతుందని, వారికి కార్పోరేట్ వైద్యం అందేలా ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా 346 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అనారోగ్యానికి గురైన వారికి మందుల పంపిణీ చేశారు. అలాగే కంటి చూపు తగ్గిన వారికి కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. 23 మందికి జిల్లా కేంద్రానికి సిఫార్సు చేసినట్లు వైద్యాధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామప్రజలు, వైకాపా నాయకులు బాలనరసింహారెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## తేదేపా నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

### - తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప

**గుడిబండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**


తేదేపా అధ్యక్షులు మద్దనకుంటప్ప

మడకశిర పట్టణ కేంద్రంలో జరిగే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప తెలుగుదేశం పార్టీ శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో నేడు శుక్రవారం జరిగే తేదేపా నియోజకవర్గస్థాయి సమావేశానికి గుడిబండ మండలంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజలవద్దకే ప్రభుత్వ వైధ్యం

### -ఎంపిడీఓ దాసానాయక్

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 26 ప్రభాతవార్త,**


కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న నాయకులు

మండలంలోని వేపులపర్తి గ్రామ పంచాయితీలో భుధవారం సర్పంచ్ రంగప్ప , ఎంపిటీసి భూషప్ప అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిడీఓ దాసా నాయక్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం తమ భాధ్యతగా తీసుకొని ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యం ప్రజల ఆరోగ్యంను క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి తగిన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమంలో ప్రజలకు వైద్యం అందించామని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం డాక్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపట్ల శ్రద్దవహించి హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని ప్రతి ఒక్కరి ఇంటివద్దకు మా బృంధం వచ్చి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొన్నారని అవసరమైన వారికి వైద్యం అందించి ఇక్కడ లేని వైద్యం రెఫర్‌చేసామని అన్నారు.అనంతరం ఐసిడియస్ సూపర్‌వైజర్ రామాంజినమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టే భాధ్యత ప్రతిఒక్కరిపై వుందని అన్నారు అనంతరం బాల్యవివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు ప్రతిఒక్కరూ తమతమ పిల్లలకు బాల్యవివాహాలు చేయకుండా పిల్లలు ఆలోచించే వయస్సు వచ్చినప్పుడు వారికి వివాహం చేస్తే వారిజీవితాలు సుఖంగా వుంటాయని అన్నారు.అనంతరం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి,కన్వినర్ బసవరాజు,శరణప్ప,తదితరులు అగన్‌వాడి సిబ్బంది గర్భవతులకు తీసుకోవాల్సిన పౌష్టికాహార స్టాల్‌లను పరిశీలించి ప్రజలకు వైద్యం అందిస్తున్న తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్తఫ్, పంఛాయితీ కార్యదర్శి సత్యమ్మ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దనకుంటలో జగనన్న సురక్షా కార్యక్రమం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

మండల పరిధి లోని మద్దనకుంట గ్రామంలో జగన న్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచు జగదాంబ కిష్టప్ప మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తరిగి మందులు అందిస్తున్నారని, ఆరోగ్య వైద్య శిబిరాల్లో వివిధ పరీక్షలు చేసి అవసరమైన వారికి అక్కడికక్కడే మందులు పంపిణీ చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరిని ఆరోగ్యవంతులుగా చేయడమే ధ్యేయంగా పథకాలను ప్రవేశపెట్టారని, కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నాగరాజునాయక్, పంచాయితీ కార్యదర్శి అమరీష్, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలెంటీర్లు, వైకాపా నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## యువత క్రీడలవైపు మొగ్గు చూపాలి

### - సబ్ ఇన్స్‌పెక్టర్ ముని ప్రతాప్

**గుడిబండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**


బ్యాటింగ్ చేస్తూ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ మునిప్రతాప్

గుడిబండ మండల సబ్ ఇన్స్‌పెక్టర్ ముని ప్రతాప్ ఆధ్వ ర్యంలో పోలీసు అమరవీరుల దినో త్సవాన్ని పుర స్కరించుకుని మండ లంలోని యువకుల కు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రమంలో మండల పరిధిలోని మద్దనకుంట సమీపంలో గురువారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్‌పెక్టర్ ముని ప్రతాప్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని యువతకు క్రీడా పోటీలు నిర్వహించాలని అనుకొన్నామని కానీ నియోజకవర్గం వ్యాప్తంగా యువకులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని కావున యువత క్రీడల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్స్ రఫిక్, రామాంజినేయులు, హరినాథ్, రామప్ప, ఉపాధ్యాయులు సాయికృష్ణ, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే పరిహారం చెల్లించాలి

**డి.హీరేహాళ్ అక్టోబరు 26 ప్రభాతవార్త**


డి.టి.కి వినతి పత్రం ఇస్తున్న రైతు సంఘం సభ్యుడు

ఖరీఫ్‌లో తీవ్ర వర్షాబావ నెలకొని పంటలు ఎండి అన్నదాతలు నష్ట పోయారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు మల్లికార్జున ప్రకటనలో డిమాండ్ చేశారు. గురువారం ఆయన డి.హిరేహాళ్ మండల డిప్యూటి తహశిల్దార్ బసవకుమార్ ను రెవెన్యూ కార్యాలయంలో కలసి మండల రైతుల ఇబ్బందులు, బాధలు, పంట నష్టం తీవ్రత వివరిస్తూ వినతి పత్రం అందించారు. ఖరీఫ్‌లో వర్షాలు కురువక పోవడంతో రైతులు సాగు చేసిన ప్రధాన వాణిజ్య పంటలైన వేరుసెనగ, పత్తి, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న లాంటి పంటలు పూర్తిగా ఎండి పోయాయని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రైతులకు న్యాయం చేయాలని ఆయన డి.టి.కి విన్నవించారు. పంటలు సాగుచేసి నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేలు, విత్తనాలు కొనగోలు చేయలేక పొలాలు బీడుగా వదలిన అన్నదాతలకు ఎకరాకు రూ.25 వేలు పరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఆయన వినత పత్రం ద్వారా డిమాండ్ చేశారు. అదే విదంగా రైతుకు ప్రత్యామ్నాయంగా పాడి పశువుల కొనుగోలుకు 50 శాతం సబ్సిడీతో విరివిగా రుణాలు మంజూరుచేసి అదనపు ఆదాయంతో రైతు అభివృద్ధికి ప్రభుత్వ బాటలు వేయాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## నేడు జాబ్‌మేళా

**హిందూపురం టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**


మాట్లాడుతున్న ట్రస్ట్ సభ్యులు

సమర్ధనం దివ్యాంగుల ట్రస్ట్ కొడికొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం హిందూపురం పట్టణంలోని బాలయేసు కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సమర్ధనం దివ్యాంగుల ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో దాదాపు 15 ప్రముఖ కంపెనీలు పాల్గొంటారని 18 సంవత్సరాల నుండి 32 సంవత్సరాల వరకు వయసుగల నిరుద్యోగ యువత జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని అదేవిధంగా 10వతరగతి, ఇంటర్, డిగ్రీ, పిజి పూర్తి చేసిన వారు రెస్యూమ్, ఆధార్‌కార్డు, విద్యార్హత దృవపత్రాలతో జాబ్‌మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9949807396, 9550394432, 9353676960, 6305334287కు సంప్రదించాలని వారు తెలిపారు.

## అనుమతి లేని లేఅవుట్లలో రాళ్ల తొలగింపు

**లేపాక్షి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**


పంచాయతీ అనుమతులు లేని లేఅవుట్

మండల కేంద్రమైన లేపాక్షిలో ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన ఓ లేఅవుట్‌లో పంచాయతీ అధికారులు రాళ్లను తొలగించారు. వివరాలు ఇలా వున్నాయి. లేపాక్షి సమీపంలోని సర్వే నెంబర్ 395-1 లెటర్ 3.62 ఎకరాల్లో ఓ వ్యక్తి లేఅవుట్ వేయడం జరిగింది. అయితే లేఅవుట్‌కు పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి లేకపోవడంతో పలుమార్లు ఆ లేఅవుట్ నిర్వాహకున్ని హెచ్చరించినా ప్రయోజనం లేకుండా పోయింది. అనుమతులు లేని ఈ లేఅవుట్‌పై అధికారులపై ఇటీవల కాలంలో కొందరు తీవ్ర ఒత్తిడి తీసుకుని వచ్చారు. ఇఓఆర్డి శివన్న, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, పంచాయతీ కార్మికులతో అనుమతులు లేని లేఅవుట్ రాళ్లను పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా ఇఓఆర్డి మాట్లాడుతూ మండల పరిధిలో అనుమతులు లేని లేఅవుట్‌లో వున్న రాళ్లను తొలగించడం జరిగిందన్నారు. ఇకపై కూడా అనుమతులు లేకుండా లేఅవుట్‌వేస్తే పంచాయతీ చట్టంప్రకారం చర్యలుతీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇదిలా వుండగా ఆహుడ పేరుతో అనుమతులు లేకుండా పలు లేఅవుట్ల యజమానులు లేఅవుట్లు వేసి ప్లాట్లను విక్రయించడం జరుగుతోందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గతంలో వేసిన లేఅవుట్లలో ఓపెన్ ప్లేస్‌లో కూడా పంచాయతీకి అప్పగించలేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అంతేకాక చోళసముద్రం పంచాయతీ పరిధిలో వేసిన లేఅవుట్‌కు అనుమతులు లేవన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

## క్రీడా సామాగ్రి అందజేత

**గుమ్మగట్ట, అక్టోబర్ 26,ప్రభాతవార్త:**


క్రీడా సామాగ్రి అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో గురువారం మండల పరిధిని ఉన్నటి వంటి 56 స్కూళ్ళకు క్రీడా సామాగ్రి అందించినట్లు ఎంఈఓ-2 రామచంద్ర తెలిపారు. మండల విద్యాశాఖ అధికారాణి ఎం.నాగమణి,ఎంఈఓ-2 రామచంద్ర,ఎమ్మార్సి సిబ్బంది వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిజం గెలిచింది కాబట్టే.. చంద్రబాబు జైలులో ఉన్నాడు

**మొదటిపేజి తరువాయి...** ఉన్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో వాలెంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి కోవిడ్ వంటి విపత్తుల్లో కూడా ప్రజలు ఇబ్బంది పడకుండా సుపరిపాలనను అందించారన్నారు. అందుకు భిన్నంగా గత ఐదేళ్ల టిడిపి పాలన కొనసాగిందని ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో అడుగడుగునా అవినీతి చోటు చేసుకుందని నాటి పాపాలు శాపాలుగా మారి నేడు రోజుకొక అవినీతి ఆధారాలతో సహా బయటికి వస్తోందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట ధనార్జనకు వాడుకుని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో పక్కా ఆధారాలు లభించడం, కోర్టులు కూడా వాటిని నిర్ధారించడంతో చంద్రబాబు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే వాస్తవాలను కప్పి పుచ్చుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలలో సానుభూతి పొందేందుకు ఎత్తుగడలువేస్తూ, చంద్రబాబు చేసిన అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం టీడీపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని ముందు పెట్టి నిజం గెలవాలి అంటూ ప్రజలను మరోమారు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా చంద్రబాబుచేసిన అవినీతి మరుగున పడే అవకాశం లేదని, ప్రజలందరికీ చంద్రబాబు గత చరిత్ర తెలుసుకాబట్టే అవినీతి చంద్రబాబు చేయలేదంటే నమ్మేపరిస్థితిలో ప్రజలు లేరని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలంతా వైసీపీ వెంటే ఉన్నారని, ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలంతా వైసీపీకి మరోమారు అండగా నిలిచేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నేతలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్ని విధాలా పెద్ద పీట వేశారని వివరించారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు లావణ్య, చంద్రలేఖ, జయలలిత, శ్రీనివాసులు, కమల్‌భూషణ్‌తోపాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## అనంతలో బస్సు యాత్ర గ్రాండ్ సక్సెస్





**మొదటిపేజి తరువాయి...** జరిగిన సభలో వేదికపై రాష్ట్ర డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, మంత్రులు గుమ్మనూరు జయరాం, ఉషాశ్రీ చరణ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపిలు సురేష్, తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఇతర వైసీపీ నేతలు చాకలి రంగన్న, నదీం, పైలా నరసింహయ్య, పామిడి వీరాంజినేయులు తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రాన్ని ఎందరో నేతలు పాలించారని, ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ సామాజిక న్యాయం తీసుకొచ్చారని, సంక్షేమ ఫలాలు సామాన్య జనాలకు అందే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర కాబినెట్‌లో 11 మంది బిసిలకు, 5 మంది ఎస్సీలకు మంత్రులుగా స్థానం కల్పించి సీఎం వైఎస్ జగన్ రికార్డు సృష్టించారన్నారు. రాబోయే ఎన్నికల్లో పేదలకు, పెత్తందారులకు సంగ్రామం జరుగుతోందని, ఇప్పుడు తరహాలోనే సామాన్యులకు కూడా సామాజిక న్యాయం జరగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో సింహంలా వైఎస్ జగన్ ఒక్కడే ఎన్నికల సంగ్రామంలోకి దిగుతున్నారని ఆయనను ఓడించేందుకు ఎన్నో రాజకీయ పార్టీలు ఒక్కటవుతున్నాయని వైసీపీ నేత సీఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదని వైసీపీ మంత్రులు వెల్లడించారు.

## వందల ఎకరాల భూమి అన్యాక్రాంతం

**మొదటిపేజి తరువాయి...** వాపోయారు. గ్రామస్తులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. వందల ఏళ్ల నుంచి సాగులో ఉన్న గ్రామస్తుల భూములను అదే గ్రామానికి చెందిన సుధాకర్‌శెట్టి తన కుటుంబ సభ్యుల పేరిట అక్రమంగా పట్టాలు పొందారని వారు ఆరోపించారు. సుమారు 200 ఎకరాలకుపైగా అక్రమంగా పట్టాలు తయారు చేయించుకుని పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. గ్రామంలో స్థిర నివాసం ఉన్న పక్కా ఇళ్లు, చర్చిలు, పచ్చిక బయళ్లు, కుంటలు, గడ్డి వాములు, రోడ్లను సైతం ఆయన తన కుటుంబ సభ్యుల పేరిట అక్రమంగా పట్టాలు చేయించుకున్నారన్నారు. ప్రశ్నించిన వారిపై తిరగబడి కోర్టు నోటీసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. శోత్రియం భూముల పేరిట అక్రమంగా ఆక్రమించుకుంటూ పేదలకు తెలియకుండా దొంగ పట్టాలను తయారు చేయించుకున్నారన్నారు. ఇందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి రెవెన్యూ అధికారులు సైతం డబ్బుకు లాలూచి పడి అప్పనంగా భూములను సుధాకర్‌శెట్టికి కట్టబెట్టారని మండి పడ్డారు. గ్రామస్తులు మ ఆట్లాడుతూ.. తమ తాత ముత్తాతల కాలము నుంచి ఇక్కడ నివసిస్తూ తమకున్న మూడు ఎకరాల పొలాన్ని చదును చేసుకుని దాదాపు 80 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తాము పట్టా కోసం దాదాపు కాళ్లు అరిగినా కూడా స్పందించని అధికారులు. సాగులోకి లేడు కనీసం పొలం ఎక్కడ ఉందని కూడా తెలియని ఒక వ్యక్తికి తమ పొలాన్ని పట్టా ఇవ్వడం జరిగిందని వాపోయారు. తాము కష్టపడి వ్యవసాయం చేస్తున్న కూడా తమకి పట్టా ఇవ్వడానికి వారికి చేతులు రాలేదని కానీ ఒక వ్యక్తి డబ్బు మూట పెట్టడంతో వారికి పట్టా ఇవ్వడం జరిగిందని రైతులు కన్నీరు మున్నీరయ్యారు. మరోరైతు మాట్లాడుతూ.. తాము 60 సంవత్సరాల నుంచి ఇక్కడ నివసిస్తున్నామని, తమకు 2007లో అప్పటి ప్రభుత్వం ఇంటి పట్టా మంజూరు చేసిందని, మేము ఇంటి నిర్మాణం చేపట్టి ఇక్కడ నివసిస్తున్నామని, కాకపోతే మాకు ఇచ్చిన పట్టా చిల్లుబాటు కాకుండా చేసి, అదే పట్టాను వేరొకరికి అధికారులు పట్టా చేసి ఇవ్వడం జరిగిందని రైతు తెలియజేశారు. తాము 60 సంవత్సరాలుగా స్థిర నివాసం ఉన్నా కూడా మాకు పట్టా ఇవ్వడానికి అధికారులకు చేతులు రాలేదని, అతను ఈ గ్రామ వాసి కాదని ఎక్కడో వేరే గ్రామస్తునికి పట్టణాల్లో నివసిస్తున్న వారికి పట్టా ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని రైతులు అడిగారు, సమస్యను ఇటీవల జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి పేదలకు న్యాయం చేయాలని, లేని పక్షంలో తమకి ఆత్మహత్యలే శరణ్యమని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు మంజప్ప, పూజారి పాలయ్య, శేఖర్, శివన్న, మూలింటి పాలయ్య, నాగేంద్ర, నింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

### - అంజుమాన్ కమిటీ అధ్యక్షులు స్టార్ ఖాలీల్

**ధర్మవరం,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**

పట్టణంలోని నివాసం ఉంటున్న ఓ మైనార్టీ పేద కుటుంబంలోని కుమార్తె వివాహానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో మైనార్టీ మత పెద్దలు షేక్షావలి,టిప్పు సుల్తాన్ బంగారు షాప్ యజయానులతో కలసి ఆ పేద కుటుంబ వివాహానికి అంజుమాన్ కమిటీ అధ్యక్షులు స్టార్ ఖలీల్ చేతుల మీదుగా 58వేలరూపాయలు ఆపేద కుటుంబానికి నగదును అందజేశారు. ఈ వివాహానికి సహకరించిన స్టార్ ఖలీల్‌కు సేక్షావలి,టిప్పు సుల్తాన్ టీమ్‌కు,జేఏసి వారికి ఆ పేద కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం...

**మొదటిపేజి తరువాయి...** జిల్లా ఎస్పి తెలిపారు.బెంగళూరు సమీపంలో చిక్కబళ్లాపూర్ శివార్లో బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారి 44 పై ఉన్న ట్రక్కు లారిని టాటా సుమో ఢీకొనడంతో మృత్యువాత పడినట్లు వారు తెలిపిన వివరాల మేరకు...తెల్లవారుజామున పొగమంచు బాగా ఉండటంతో డ్రైవర్ లిరీని గమనించి ఉండకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉండచ్చుని చిక్‌బళ్లాపూర్ ఎస్పీ డిఎల్ నగేష్ తెలిపారు.మరణించిన వారిలో ఒక చిన్న పాప,ముగ్గురు మహిళలు,9 మంది పురుషులు ఉన్నారని,మృతులు ఆంధ్రప్రదేశ్‌లోని గోరంట్లకు చెందిన వారని,బెంగళూరులోని హొంగసంద్రంలో నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు.ఐదుగురు వ్యక్తులు అక్కడి అక్కడే మృతి చెందగా,మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారని,దసరా పండుగకు సొంతూరికి వచ్చి మళ్లీ బెంగళూరుకు వెళ్తుంగడా ఈ ఘటన జరిగినట్లు వారు తెలిపారు.చిక్‌బళ్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు హరిజన నరసింహులు (45) కల్లగేరి గ్రామం, డ్రైవర్ వెంకటనారాయణ(51) నవాబుకోట గ్రామం,ఓబులదేవర చెరువు మండలం, వెంకట సుబ్బమ్మ(48)నవాబుకోట గ్రామం,ఓబులదేవర చెరువు మండలం,మంగళ మూర్తి(42) మార్గాని గుంట్ల,కర్నాటక,బోయ వెంకటాద్రి (27) వానవోలు గ్రామం,గోరంట్ల మండలం,బోయ లక్ష్మి (23) వానవోలు గ్రామం,గోరంట్ల మండలం,నేసే అరుణ (38) చౌడేశ్వరి కాలనీ,గోరంట్ల మండలం,సాయి (7) చౌడేశ్వరి కాలనీ,గోరంట్ల మండలం,పవన్ కొత్తచెరువు,సుబ్బమ్మ (66) బెంగళూరు, నారాయణప్ప (50) మరకుంటపల్లి, గొల్ల శాంతమ్మ (37) గోనిపెంట,పెనుగోండ మండలం,గొల్ల రజవర్ధన్ (15),శంకరప్ప, గోనిపెంట పునుగోండ మండలాలకు చెందిన వారు మృతి చెందినట్లు వారు తెలిపారు.




ప్రమాదంలో మృతిచెందిన భార్యభర్తలు (ఫైల్ ఫోటో)

04ATP13.qxd:04ATP13.qxd 27/10/23 10:38 PM Page 1



# పామిడి వీరా ఇంట మంత్రి గుమ్మనూరు జయరాం

- మంత్రి గుమ్మనూరు జయరాంకు పామిడి వీరా, లిఖిత ఘనస్వాగతం



మంత్రి గుమ్మనూరు జయరాంకు స్వాగతం పలుకుతున్న పామిడి వీరాంజనేయులు

**పామిడి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

రాష్ట్ర కార్మిక ఉపాధిశాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకు గురువారం పామిడిలో ఘనస్వాగతం లభించింది. శింగనమల సామాజిక సాధికారిక యాత్ర పేరుతో అధికారపార్టీ చేపట్టనున్న బస్సు యాత్రలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర కార్మిక ఉపాధిశాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకు పామిడిలో వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు ఆయన కుమార్తె ప్రస్తుత ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖిత, వైసీపీ శ్రేణులు స్వాగతం పలికారు. మంత్రి గుమ్మనూరు జయరాం ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు ఇంటికి చేరుకోవటం వారికి ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖిత, ఆమె కుటుంబ సభ్యులు పుష్పగుచ్చాలను అందజేసి ఆహ్వానించి తేనేటి విందు ఇచ్చారు. దీంతో వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావటంతో అక్కడి ప్రాంతం కిటకిటలాడింది. పామిడి వీరాంజనేయులు, లిఖితతో పలు అంశాలపై చర్చించిన మంత్రి గుమ్మనూరు జయరాం చర్చించి ప్రస్తుత రాజకీయ పరిస్థితి, పార్టీ వ్యవహారాలపై ఆరా తీసినట్లు సమాచారం. అనంతరం పామిడి వీరాంజనేయులు, లిఖిత, వైసీపీ శ్రేణులు మంత్రి గుమ్మనూరు జయరాంను ఘనంగా సన్మానించారు. అంతకుముందు ప్రోటోకాల్ ప్రకారం మంత్రి గుమ్మనూరు జయరాంను తహశీల్దార్ సునీతాబాయి, ఆర్ఐ క్రాంతికుమార్, విఆర్ఓ శ్రీకాంత్‌రెడ్డిలు కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొనగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.



ప్రోటోకాల్ ప్రకారం మంత్రి గుమ్మనూరును కలిసిన తహశీల్దార్, ఆర్ఐ, విఆర్ఓలు.

**సైనికుడిలా పోరాడుతా జగన్‌ను తిరిగి సిఎంగా చేస్తాం :**

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భవించిందని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వార జనన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్య మంత్రిగా ఉంటారని ఆపార్టీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టిని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంద్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారన్నారు. నేను ఎప్పటికీ వైసీపీకి విధేయుడనేనని పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తూనే జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు సైనికుడిలా పోరాడుతానని ఆయన వెల్లడించారు.

# నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలి..!

- ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
- ఉరవకొండ ప్రాంతంలో ఎండిన పంట పొలాల పరిశీలన

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి పెట్టుబడులు కూడా తిరిగిరాక నష్టపోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ కోరారు.



పూర్తిగా ఎండిపోయిన కంది చెట్టును చూపుతున్న ఎమ్మెల్యే



ఎదుగుదలలేని పప్పుశెనగ పొలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గురువారం ఆయన ఉరవకొండ మండలంలోని లత్తవరం, షేక్షానుపల్లి గ్రామాల మధ్య ఎండిపోయిన కంది, రబీ పంట కాలంలో రైతులు సాగు చేయగా వర్షాలులేక ఎదుగుదలలేని వాడుముఖం పట్టిన పప్పుశెనగ పంట పొలాలను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా బాధిత రైతులతో పంట పెట్టుబడికి ఎంత ఖర్చు పెట్టారు, దిగుబడి ఎంత కోల్పోయారు అన్న విషయమై ఆరా తీశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ వర్షాభావంతో పూత దశలోవున్న కంది పంట పూర్తిగా ఎండిపోగా, పప్పుశెనగ పంట మొలక దశలోనే వాడిపోతోందన్నారు. ఖరీఫ్ పంట కాలంలో సాగైన ప్రధాన పంట వేరుశెనగ దిగుబడి గణనీయంగా తగ్గిందని ఎకరాకు కనీసం బస్తా, రెండు బస్తాల దిగుబడి కూడా గగనమైందని రైతులకు పెట్టుబడులు కూడా తిరిగిరాకపోగా అప్పులు మిగిలాయన్నారు. ఉరవకొండ ప్రాంతంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని ప్రభుత్వం మానవతా దృక్పదంతో ఆలోచించి కరువు రైతులకు ఆర్థిక సాయం అందించి అన్ని విధాల ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడి రైతుల పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మండల అధ్యక్షుడు ఎన్.విజయభాస్కర్, ఇంద్రావతి మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్, నాయకులు నెట్టం రాంబాబు, మేళ్ళ తిమ్మప్ప, కె.ఖలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# వివక్షకు గురిచేస్తున్న ప్రభుత్వాలు...వాల్మీకి సంఘం

**డి.హిరేహాళ్ అక్టోబరు 26 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి సామాజిక వర్గం ను వివక్షకు గురిచేస్తున్నాయని రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి. సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, ఉప కోశాధికారి పైతోట రఘు సభ్యులతో కలసి సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని రాజకీ పార్టీలు వాల్మీకుల ఓట్లు కోసం అక్కన చేర్చుకుంటూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్టీ పునరుద్ధరణ చేసి వాల్మీకులకు న్యాయం చేస్తామని హామీలు గుప్పిస్తూ మోసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. పక్కనే కర్ణాటక రాష్ట్రంలోని వాల్మీకులు, ఆంధ్రప్రదేశ్‌లోని అయిదు జిల్లాల్లోని వాల్మీకులు ఎస్టీలుగా కొనసాగుతుంటే మరో ఎనిమిది జిల్లాల్లోని వాల్మీకులను పాలకులు వంచిస్తున్నారని ఆయనతెలిపారు. ప్రస్తురాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ అంశంపై హామీ ఇచ్చి విస్మరించిందని ఈ నేపథ్యంలో తాము ప్రభుత్వం చేపట్టే వాల్మీకి జయంతిలో వాల్మీకులు ఎందుకు పాల్గొనాలి తాము మా సామాజిక వర్గంకు ఏమని సమాధానం చేప్పాలని ఆయన ప్రభుత్వ పెద్దలను ప్రశ్నించారు. రాయదుర్గంలో నిర్మాణంలో ఉన్న వాల్మీకి కల్యాణ మండపం, వాల్మీకి విగ్రహ ప్రతిష్ట అనంతరం నియోజకవర్గంలోని మా వాల్మీకి కుటుంబ సభ్యుల ఐకత్యతో కలసి నవంబరు చివరిలో లేదా డిసెంబరు మొదటి వారంలో మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా జరుపుకుంటామని ఆయన సభ్యుల నిర్ణయం మేరకు సమావేశంలో ప్రకటించారు.



వాల్మీకి సంఘం సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న బండి

**అనాదిగా వాల్మీకులకు అన్యాయం...కార్యదర్శి**

బ్రిటీష్ పాలనలో వాల్మీకులు ఎస్టీలుగా కొనసాగేవాళ్ళమని మన పాలకుల స్వార్థంకు బలయ్యామని గత 65 ఏళ్ళుగా ఎస్టీ పునరుద్ధరణ కోసం చేస్తున్న వాల్మీకుల పోరాటంను మన పాలకులే నీరుగారుస్తున్నారని ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి. సిద్దప్ప చెప్పారు. ఆయా ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు వాల్మీకుల ఓట్లు దండు కోవడం కోసం కల్లిబొల్లి కబుర్లు చెబుతూ అనంతరం చేతులెత్తేస్తున్నారని అలాంటప్పుడు వాల్మీకులు ఎందుకు మహర్షి జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం తోపాటు, ఇతర రాజకీయ పార్టీలను ప్రశ్నించారు. మహర్షి వాల్మీకి జయంతిని ఎప్పటిలాగే తాము ఎలా ఎప్పుడు జరుపుకోవాలో మా వాల్మీకి సోదరుల సలహాలు, నిర్ణయం మేరకు జరుపుకుంటామని ఆయన తెలిపారు. అంతే కాకుండా పక్కనే కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 15 మంది, బిజెపీలో ఇద్దరు, జెడిఎస్‌లో ఒకరు ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తగ ప్రభుత్వం ఒక వాల్మీకికి ఎమ్మెల్యే ఇచ్చి మంత్రిగా కొన సాగించిందని, ప్రస్తుత ప్రభుత్వం ఒక వాల్మీకిని మంత్రిగా, మరో వాల్మీకిని ఎంపీగా కొనసాగిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆయా రాజకీ పార్టీలు కర్ణాటక రాష్ట్రంలో లాగా వచ్చే ఎన్నికల్లో వాల్మీకులకు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే పదవులు ఇవ్వాలని, ఏ పార్టీ ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్యే సీట్లు కేటా ఇస్తుందో ఆ పార్టీకి మా వాల్మీకి సామాజికవర్గం ఐకమత్యంగా అండగా నిలుస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, హనుంతరాయుడు, సభ్యులు సిద్దలింగప్ప, తిప్పేస్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మికి విగ్రహాప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

వాల్మికి మహర్షికి పూలమాల వేస్తున్న మంత్రి



వాల్మికి మహర్షికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి

**బ్రమ్మసముద్రం అక్టోబర్ 26 ప్రభాతవార్త,**

మండలంలోని గోంచిరెడ్డిపల్లి గ్రామంలో వాల్మికి విగ్రహాప్రతిష్ట కార్యక్రమానికి హాజరైనమంత్రికి వాల్మికి సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి ఉషాశ్రీచరణ్ వాల్మికి విగ్రహానికి పూలమాలవేసి వాల్మికి మహర్షికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మత్రి మాట్లాడుతూ ప్రతి వాల్మికి సోదరుడు వాల్మికి మహర్షిఅంతటివారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్నిగ్రామాల వాల్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి పట్టుకెళ్లండి

- రాబోయే ఎన్నికల్లో వైసిపి ముందజలో ఉండాలి
- అవినీతి అక్రమాలు చేసే చంద్రబాబును నమ్మకండి- విప్ కాపు



కార్యక్రమంలో మాట్లాడుతున్న విప్ కాపు

**గుమ్మగట్ట,అక్టోబర్ 26,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని పూలకుంట గ్రామంలోని రాధాకృష్ణ ఆశ్రమంలో జరిగిన గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహసారదుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, నిరుపేద వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందాలంటే రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా గెలిప్చిఏ విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. పూలకుంట రాధాకృష్ణ ఆశ్రమంలో సచివీఆలయ కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లతో నిర్వహించిన ఎందుకు జగనే కావాలి శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైనారు. అవినీతిలోచంద్రబాబుకు అస్కార్ అవార్డు ఇవ్వాలని ప్రభుత్వ విప్ అన్నారు. 2014 ఎన్నికల్లో సాధ్యం కాని హామీలుఇచ్చి ప్రజలను నయవంచనచేసిన మోసగాడని దుయ్యబట్టారు. రాష్ట్రన్ని దీవాలతీయించడంలో చంద్రబాబునుమించిన వారు లేరన్నారు. అవినీతి, అక్రమాలు చేయడంలో చేయడంలో చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. చద్రబాబు ఎన్ని హామిలు ఇచ్చిన ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈకార్యక్రమంలో మండలకన్వీనర్ గౌని కాంతారెడ్డి, జడ్పిటిసి మహేష్, ఎంపిపి భవాణి, కాంట్రాక్టర్ లక్ష్మికాంతరెడ్డి, ఎస్సీ సెలన రాష్ట్ర కార్యదర్శి గోవిందు, సచివాలయ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వాలంటీర్లు, గృసారదులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ఉత్తీర్ణతలో ఏపి మోడల్ స్కూల్‌ను జిల్లాలోనే ముందంజలో నిలపాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



మోడల్ స్కూల్ గోడౌన్ తనిఖీ చేస్తున్న కలెక్టర్

**శెట్టూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

వచ్చే 10వ తరగతి పరీక్షల ఉత్తీర్ణతలో ఏపి మోడల్ స్కూల్‌ను జిల్లాలోనే ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. గురువారం శెట్టూరు మండల కేంద్రంలోని ఏపి మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు..పరీక్షల్లో పూర్తి స్థాయిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులందరిలో పోటీ తత్వం ఉండాలన్నారు. పరీక్షల ఫలితాలు మెరుగుపడేలా అందరూ బాగా చదువుకోవాలన్నారు. అనంతరం సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, వార్డెన్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాణి సుస్మిత, డిఎల్‌డిఓ శంకర్, మండల స్పెషలాఫీసర్ నీలమయ్య, తహశీల్దారు ఫణికుమార్, ఎ ఒపిడిఓ రఘురామారావు, ఎంఈఓలు రాణి, శ్రీధర్, ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

- తాగు, సాగునీటి సమస్యలపై వినతిపత్రం అందజేత

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ బి.గౌతమికు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ బి.గౌతమిను కలిసారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉరవకొండ మండలం నిబంగల్లు వద్దగల సమ్మర్ స్టోరేజీ ట్యాంకులతోపాటు విడపనకల్లు, కొనకొండ్ల సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తి సామర్థ్యంతో నింపడం గూర్చి చర్చించారు. హెచ్‌ఎల్‌సీకు నవంబర్ 10 నుంచి నీటి సరఫరా ఆగిపోనున్న క్రమంలో నింబగల్లు గ్రామంవద్ద హెచ్‌ఎల్‌సీ కాలువలో రింగ్‌బండ్ వేసి నీటిని కాలువలో నిలువ చేసుకోవడం, హంద్రీనీవా కాలువ నుండి వచ్చే నీటిని సక్రమంగా వాడుకొని జనవరి వరకు నీటిని అందించడం, పీఏబీఆర్ జలాశయంకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని నింపడంపై చర్చించారు. ఈ సందర్బంగా నియోజకవర్గంలోని వివిధ సమస్యల పరిష్కారానికిగాను కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు

- వైఎస్ జగన్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు - డిప్యూటీ సీఎం అంజాద్ బాషా



బస్సు యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

**శింగనమల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైఎస్‌ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల్లో అర్హులందరికీ అవినీతికి, వివక్షతకు తావు లేకుండా పార్టీలకు, కులాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా పేర్కొన్నారు. గురువారం శింగనమల నియోజకవర్గ కేంద్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషిని రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వివరించేందుకు సామాజిక సాధికారిక బస్సు యాత్రను నిర్వహించారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ జిల్లా ఇన్‌చార్జ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాషా, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యలు హాజరయ్యారు. ఈ సందర్బంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో వైకాపా తిరుగులేని విజయం సాధిస్తుందన్నారు. అనంతరం మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. బిసిలంటే బ్యాక్‌వర్డ క్యాస్ట్ కాదని, పార్టీలకు బ్యాక్ బోన్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారన్నారు. రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అన్ని రకాలుగా న్యాయం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. రియల్ పొలిటికల్ స్టార్ ఇన్ ఇండియా అంటూ పేర్కొన్నారు. బిసిలకు అండగా నేనున్నాను, కుల మతాలకు, పార్టీలకు అతీతంగా జగనన్న సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 కచ్చితంగా సాధిస్తామని ఆమె తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేసిన ఘనత దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి 6 హామీలు కూడా అమలు చేయలేదని ఆమె తెలిపారు. రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు, మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించేందుకు ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు, కావున ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ ఆమె కృతజ్ఞతలుతెలుపుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుని ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. శింగనమల నియోజకవర్గంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో రాష్ట్రంలో అదే పార్టీ అధికారంలోకి రాడం ఖాయమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, అనంతపురం మేయర్ వసీం, ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్ హరిత, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, వైకాపా సీనియర్‌నేత నదీం అహ్మద్, ఎంపిపి యోగేశ్వరి, బుక్కరాయ సముద్రం ఎంపిపి సునీత, జడ్పి వైస్ చైర్మన్ వెంకటరత్నమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్యార్మీ గంధంలో పాల్గొన్న ఎమ్మెల్యే వైవిఆర్

**గుత్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ముస్లింల పవిత్రమాసమైన గ్యార్మీ గురువారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో గంధం కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. మండలంలోని రజాపురం గ్రామంలో వున్న మాబుసుబహాని జెండాకట్ట వద్ద ఆయన ప్రత్యేక ప్రార్థనలు గావించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కేశవులు, చిన్నషెక్షావలి, హాజి, మలన్‌బాబా, రాజు, ఎర్రిస్వామి, దాదాఖలందర్, మహబూబ్‌బాష, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వైవిఆర్ ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

# అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిద్దాం

-వైసిపి సమన్వయకర్త దీపికావేణు



సమావేశంలో మాట్లాడుతున్న దీపికావేణు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

నియోజకవర్గం పరిధిలోని నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, వాలంటీర్లతో కలిసి నియోజకవర్గంలోని ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలని నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. గురువారం పట్టణంలోని ఓ ఫం క్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ప్రజల్లోకి తీసుకెళ్లి గత నాలుగు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడాలను ప్రజలకు వివరించి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చిలమత్తూరు మండల ఎంపిపి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో చిలమత్తూరు మండలానికి చెందిన వంద మందికిపైగా టిడిపికి చెందిన వారు వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి సమన్వయకర్త దీపికావేణు కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకురాలు మధుమతి, వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, జెసిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ మారుతిరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల ఎంపిపిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి దగాకోరుల దండయాత్ర

- మాజీ మంత్రి కాలవ మండిపాటు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

బలహీన వర్గాల సంక్షేమానికి సమాధి కట్టిన నయవంచకులు వైసిపి నాయకులని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. నగరంలోని ఎంవైఆర్ కళ్యాణమండపంలో గురువారం సాయంత్రం జరిగిన శింగనమల నియోజకవర్గం టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇందులో భాగంగా వైసిపి సామాజిక బస్సుయాత్రకు నిరసనగా పార్టీ నాయకులతో కలిసి నల్ల బెలూన్లను ఎగురవేశారు. మోసకారి సంక్షేమంతో బడుగుల భవిష్యత్తును సర్వనాశనం చేస్తున్న వైసిపి మంత్రులకు బలహీన వర్గాల పేరెత్తే నైతిక అర్హత లేదన్నారు. అది సామాజిక బస్సుయాత్రలా లేదని వైకాపా దగాకోరుల దండయాత్రలా వుందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం నలుగురు రెడ్ల చేతుల్లో నలుగుతోందని దుయ్యబట్టారు. సిఎం బాబాయ్ వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనే దుష్టచతుష్టయం రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేస్తోందన్నారు. పాలనలో ఎలాంటి భాగస్వామ్యం లేని ఉత్సవ విగ్రహాల్లాంటి బిసి, ఎస్సి మంత్రులు సామాజిక బస్సుయాత్ర పేరుతో ఏ ముఖం పెట్టుకుని ప్రజల దగ్గరకొస్తున్నారని నిలదీశారు. జగన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో బడుగుల సంక్షేమం నిర్లక్ష్యపు ఉరికొయ్యకు వేలాడుతోందన్నారు. ముఖ్యంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ కార్పోరేషన్ల స్వయం ఉపాధి పథకాలను పూర్తిగా ఎత్తివేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతిని దారుణంగా దెబ్బతీశారన్నారు. సిఎం జగన్ తన పెత్తందారీ పోకడలతో బిసి నాయకులను అణచివేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లలో పది శాతం కోత విధించి 16 వేల పైచిలుకు పదవులను బిసిలకు జగన్ దూరం చేశాడన్నారు. దళితులకు వ్యవసాయ భూములు కొనుగోలు చేసి కూలీలను రైతులుగా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అలాంటి శాశ్వత పనులు, పేదల ఆర్థిక స్థితిని పెంచే కార్యక్రమాలు ఇప్పుడెందుకు జరగడంలేదని ఆయన ప్రశ్నించారు.